### జేఎన్‌టీయూలో

## పీసీబీ, ఫ్యాబ్రికేషన్‌పై ముగిసిన వర్క్‌షాపు

హైదరాబాద్, జనవరి 25 (నమస్తే తెలంగాణ) : జేఎన్‌టీయూలో పీసీబీ డిజైన్, ఫ్యాబ్రికేషన్‌పై ప్రారంభమైన రెండు రోజుల వర్క్‌షాపు ఆదివారంతో ముగిసింది. ఆ యూనివర్సిటీలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇన్నోవేటివ్ లెర్నింగ్ అండ్ టీచింగ్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహించారు. విద్యార్థులకు వారి సొంత సర్క్యూట్ బోర్డులను సృష్టించడం, వాటిని పరీక్షించడంలో ఆచరణాత్మక అనుభవాన్ని వర్క్‌షాపు కల్పించింది. డిజైన్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి, ల్యాప్‌టాప్‌లలో పీసీబీని రూపొందించడం, భాగాలను జాగ్రత్తగా ఉంచడం, సర్క్యూట్ లే అవుట్‌ను ప్లాన్ చేయడంతోపాటు డిజైన్‌ను ఖరారు చేసిన తర్వాత లే అవుట్‌ను బోర్డుపైకి బదిలీ చేసి, భాగాలను అసెంబుల్ చేసేలా వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్క్‌షాపు కన్వీనర్‌గా వర్సిటీ డీఐఎల్‌టీ డైరెక్టర్ ఎం సుష్మ, కో ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ కే హెచ్ ఫణిశ్రీ వ్యవహరించారు.

## జేఎన్‌టీయూలో ముగిసిన కార్యశాల



హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ డైరెక్టరేట్ ఆఫ్ ఇన్నోవేషన్ లెర్నింగ్ అండ్ టీచింగ్(డీఐఎల్‌టీ) ఆధ్వర్యంలో.. రెండురోజుల పాటు పీసీబీ డిజైన్, ఫ్యాబ్రికేషన్‌పై ఈఈఈ విద్యార్థులకు స్థానికంగా నిర్వహించిన కార్యశాల ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు సర్క్యూట్ బోర్డులు తయారు చేసి వాటిని పరిశీలించారు. వాటి పనితీరును తోటివారికి వివరించారు. డిజైనింగ్‌లో ఉపయోగించే సాఫ్ట్‌వేర్‌పైనా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఐఎల్‌టీ డైరెక్టర్ ఎం. సుష్మ, కో-ఆర్డినేటర్లు కె. హెచ్. ఫణిశ్రీ, నాగసుజాత, అధ్యాపకులు నబీషరీఫ్, యాదగిరి, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూలో వర్క్‌షాప్

బాలానగర్: ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందినట్లయితే ప్రాథమికంగా పనిలో విజయం సాధించవచ్చునని డీఐఎల్ డైరెక్టర్ ఎం. సుష్మ అన్నారు. ఆదివారం జేఎన్‌టీయూహెచ్‌లో డైరెక్టర్ ఆఫ్ ఇన్నోవేటివ్ లెర్నింగ్ అండ్ టీచింగ్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు పీసీబీ డిజైన్, ఫ్యాబికేషన్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. వారు డిజైన్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి వారి ల్యాప్‌టాప్‌లలో పీసీబీని రూపొందించడం, భాగాలను జాగ్రత్తగా ఉంచడం, సర్క్యూట్ చేయటం విజయవంతంగా పరీక్షించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్‌లు ఫణిశ్రీ, కె. నాగసుజాత, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.